'ఆంధ్ర విశ్వకళా పరిషత్' శతవార్షికోత్సవాల సందర్భంగా

వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా

సంయుక్త నిర్వహణలో

రెండవ అఖిల భారత తెలుగు సాహితీ సదస్సు

(The Second Telugu Literary Symposium of India)

December 1-2, 2026

డా. అంబేద్కర్ ఆడిటోరియం, ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రాంగణం, విశాఖపట్నం

సాదర ఆహ్వానం

ఆంధ్ర విశ్వకళా పరిషత్ శతవార్షికోత్సవాల సందర్భంగా **ఆంధ్ర విశ్వవిద్యాలయ తెలుగు శాఖ**, **వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా** సంయుక్త నిర్వహణలో అంతర్జాతీయ స్థాయిలో "**రెండవ అఖిల భారత తెలుగు సాహితీ సదస్సు**" **డిసెంబర్ 1-2, 2026 (మంగళ, బుధవారాలు)** తేదీలలో ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రాంగణంలో డా. అంబేద్కర్ ఆడిటోరియం, విశాఖపట్నంలో జరుగనుంది.

గత వంద సంవత్సరాలుగా తెలుగు భాషా, సాహిత్యాలకు అనితరసాధ్యమైన సేవలు అందిస్తున్న ఆంధ్ర విశ్వవిద్యాలయం, గత మూడున్నర దశాబ్దాలుగా ఐదు ఖండాలలో, 9 దేశాలలో ప్రపంచ స్థాయి సాహితీ సదస్సుల నిర్వహణానుభవం కలిగిన వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ప్రతిష్టాత్మకమైన సాహితీ సదస్సుకు, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలనుండే కాక దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాల తెలుగు పండితులు, కవులు, రచయితలు, విశ్లేషకులు, సాహితీవేత్తలూ మొదలైన తెలుగు భాషాభిమానులు అందరూ ఆహ్వానితులే.

తమదే అయిన ఈ ప్రత్యేక వేదికలో, సహ తెలుగు భాషా, సాహిత్యాభిలాషులని కలుసుకోవడం, తమ అభిప్రాయాలను పంచుకోవడం, తెలుగు భాషా, సాహిత్యాలపై తమ మక్కువ చాటుకోవడం ఈ సాహితీ సదస్సు ముఖ్యోద్దేశ్యం.

ప్రతిష్టాత్మకమైన ఈ సదస్సులో సాహిత్యపరమైన అంశాలపై ప్రసంగించదల్చుకున్న వక్తలు, స్వీయ కవితా పఠనంలో పాల్గొనదల్చుకున్నవారి నుండి పత్రసమర్పణ ప్రతిపాదనలు/కవితలు ఆహ్వానిస్తున్నాము. విదేశాలలో నివసిస్తున్న డయాస్పోరా రచయితల ప్రతిపాదనలు కూడా స్వాగతిస్తున్నాము.

నమోదు, ఆఖరి తేదీ

గూగుల్ పత్రం లంకె	పత్ర సమర్పణ ప్రతిపాదనలు, స్వీయ కవితా పఠనం, ప్రతినిధులు నమోదు చేసుకోవలసిన గూగుల్ పత్రం లంకె https://forms.gle/7o94vfEGkoDE3nfm9
ఆఖరి తేదీ	ప్రతిపాదనలు మాకు అందవలసిన ఆఖరి తేదీ: **నవంబర్ 20, 2026**

సూచనలు, నిబంధనలు

ప్రసంగాలు	ప్రసంగాంశాలు ప్రాచీన సాహిత్యం నుంచి ఆధునిక పోకడల దాకా తెలుగు భాష, సాహిత్యాలకి మాత్రమే పరిమితమై ఉండాలి. వక్తల ప్రసంగ సమయం 5-10 నిమిషాలు.
స్వీయ కవితా పఠనం	స్వీయ కవితా పఠన సమయం 3-5 నిమిషాలు. సమయాభావం వలన, నమోదు చేసుకున్నవారిలో మొదటి 15 మందికి మాత్రమే ఈ విభాగంలో పాల్గొనే అవకాశం ఉంటుంది. ఎంపిక అయిన వారికి మాత్రమే ఆమోదం తెలియజేయబడుతుంది.
ప్రేక్షక ప్రతినిధులు	ప్రేక్షకులుగా పాల్గొనదల్చుకున్న ప్రతినిధులు కూడా పై పత్రంలో నమోదు చేసుకోవాలి. పైన ఇచ్చిన లంకెలో గడువు తేదీలోపుగా నమోదు చేసుకున్నవారికి మాత్రమే సదస్సులో ప్రవేశం ఉంటుంది.
ఏర్పాట్లు, ఖర్చులు	వక్తలతో సహా సదస్సులో పాల్గొనడానికి ఎవరి ఏర్పాట్లు వారే సొంత ఖర్చులతో చేసుకోమని కోరుతున్నాము. సదస్సు కార్యనిర్వాహక వర్గం ఏ ఒక్కరికీ పారితోషికం, దారి ఖర్చులు, స్థానిక వసతి సౌకర్యం కల్పించడం లేదు.
ఫలహారం, భోజనం	సదస్సు జరిగే రెండు రోజులూ ప్రేక్షక ప్రతినిధులతో సహా అందరికీ ఫలహారం, భోజన సదుపాయాలు కల్పించబడతాయి.

కార్యనిర్వాహక వర్గం

సదస్సు అధ్యక్షులు	**గౌ. ఉప కులపతి డా. జి.పి. రాజశేఖర్** – ఆంధ్ర విశ్వవిద్యాలయం
ప్రధాన నిర్వాహకులు	**డా. వంగూరి చిట్టెన్ రాజు** – వంగూరి ఫౌండేషన్
సంచాలకులు	**ఆచార్య జె. అప్పారావు** – ఆంధ్ర విశ్వవిద్యాలయం **శాయి రాచకొండ** – వంగూరి ఫౌండేషన్
అంతర్జాతీయ సమన్వయకర్త	**రాధిక మంగిపూడి** – వంగూరి ఫౌండేషన్
స్థానిక సమన్వయకర్తలు	**జె.పి. శర్మ** **లక్ష్మి రామ్ ప్రసాద్**
గౌరవ సలహాదారులు	**"పద్మభూషణ్" డా. యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్** **"శిరోమణి" డా. వంశీ రామరాజు**

సంప్రదించవలసినవారు

అతిథి సౌకర్యాలు, సభా ప్రాంగణం	**ఆచార్య జె. అప్పారావు** – విశ్వవిద్యాలయ తెలుగు శాఖ వాట్సాప్: **+917382846355**
ప్రసంగాలు, కార్యక్రమ అజెండా	**రాధిక మంగిపూడి** – ముంబై వాట్సాప్: **+919029409696**
పౌర సంబంధాలు	**శాయి రాచకొండ** – హ్యూస్టన్, టెక్సస్ వాట్సాప్: **+1 281 235 6641**